జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, సెప్టెంబర్ 24, 2026 పేజీలు:13



02లో

త్యాగానికి దక్కిన సైనిక గౌరవం - దివంగత ఆర్మీ జవాన్ బసిరెడ్డి యాదగిరికి 'బలిదాన్' అవార్డు

# ఎద్దుల బండిపై గణనాథుడి శోభాయాత్ర

గండీడ్(ప్రజా జ్యోతి):

పగిడ్యాల్ గ్రామంలో శివాజీ ఛత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో పగిడ్యాల్ శివాజీ ఛత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిమజ్జనం

వినాయకుడిని ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిపై ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన శోభాయాత్రలో యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గ్రామం మార్మోగింది. భక్తులు నృత్యాలు చేస్తూ, భక్తిగీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ ఛత్రపతి యువజన సంఘం సభ్యులు, గ్రామ యువత, భక్తులు పాల్గొన్నారు.



# వినాయకుడి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలి

## - గూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమం

చిన్నంబావి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)

చిన్నంబావి మండలంలోని గూడెం గ్రామంలో 6, 7వ వార్డుల పరిధిలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సనాతన ధర్మం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల తొమ్మిదో రోజు సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. భక్తితో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సన్నతన ధర్మం కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ఖ











# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం- ఎంఈఓ జనార్ధన్

### కిందపడినప్పుడు లేచి నిలబడటం నేర్పించేది క్రీడలే ఎస్ఐ శేఖర్‌రెడ్డి

### మానసిక స్థైర్యాన్ని పెంచుతాయి క్రీడలు ప్రధానోపాధ్యాయులు కె.ఎం. చంద్రకాంత్

**గండీడ్, (ప్రజా జ్యోతి):**

క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని గండీడ్ మండల విద్యాధికారి జనార్ధన్ అన్నారు. రుసుంపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన అండర్-14, అండర్-17 బాలికల 70వ ఎస్‌జీఎఫ్ గండీడ్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జనార్ధన్ మాట్లాడుతూ క్రీడలు ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తాయన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. జట్టుగా ఆడటం వల్ల పరస్పర సహకారం, తోటివారిపై గౌరవం పెరుగుతాయని, ఇవి భవిష్యత్తులో మంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. గండీడ్ ఎస్ఐ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం గెలుపు కోసం మాత్రమే కాకుండా జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొనే స్ఫూర్తిని ఇస్తాయన్నారు. కిందపడినప్పుడు మళ్లీ లేచి నిలబడే పట్టుదలను క్రీడలు నేర్పిస్తాయని అన్నారు.ప్రధానోపాధ్యాయులు కె.ఎం. చంద్రకాంత్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపుతో పాటు ఓటమిని కూడా సమానంగా స్వీకరించే తత్వాన్ని క్రీడలు నేర్పిస్తాయని తెలిపారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగడం ద్వారా విద్యార్థుల్లో మానసిక స్థైర్యం పెరుగుతుందని అన్నారు.ఖోఖో, కబడ్డీలో ప్రతిభ చూపిన బాలికలుఈ మండల స్థాయి క్రీడా పోటీల్లో మొత్తం 10 పాఠశాలల బాలికలు పాల్గొన్నారు. అండర్-17 ఖోఖో విభాగంలో మొదటి బహుమతిని జెడ్పీహెచ్ఎస్ వెన్నచేడ్ బాలికలు, ద్వితీయ బహుమతిని జెడ్పీహెచ్ఎస్ కొమిరెడ్డిపల్లి బాలికలు సాధించారు.అలాగే కబడ్డీ విభాగంలో మొదటి బహుమతిని కేజీబీవీ గండీడ్ బాలికలు, ద్వితీయ బహుమతిని



జెడ్పీహెచ్ఎస్ వెన్నచేడ్ బాలికలు కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రుసుంపల్లి గ్రామ సర్పంచ్ గౌరమ్మ, ఉపసర్పంచ్ అంజమ్మ, పీడీ రాములు, పీఈటీలు అంజిలయ్య, బాసమ్మ, గ్రామ పెద్దలు భీమయ్య, అనంతయ్య, బీజేవైఎం గండీడ్ మండల అధ్యక్షులు చిట్యాల యాదగిరి, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు గణేష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి దక్కిన సైనిక గౌరవం - దివంగత ఆర్మీ జవాన్ బసిరెడ్డి యాదగిరికి 'బలిదాన్' అవార్డు

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మొదటిపేజీ తరువాయి

దేశ రక్షణ కోసం సైన్యంలో సేవలందించి ప్రాణత్యాగం చేసిన నవాబ్ పేట మండలం కూచూరు గ్రామానికి చెందిన దివంగత ఆర్మీ జవాన్ బసిరెడ్డి యాదగిరికి అరుదైన సైనిక గౌరవం లభించింది. అత్యున్నత ధైర్యం, త్యాగం, బలిదానానికి ప్రతీకగా భావించే 'బలిదాన్' అవార్డు ను ఆయనకు ప్రదానం చేశారు.భారత సైన్యంలోని పారా (పారా స్పెషల్ ఫోర్సెస్) యూనిట్లకు సంబంధించిన అత్యున్నత కార్యాచరణ చిహ్నంగా 'బలిదాన్' బ్యాడ్జ్కు ప్రత్యేక గుర్తింపు ఉంది. "బలిదాన్ పరమ ధర్మ" త్యాగమే సర్వోన్నత ధర్మం అనే స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గౌరవం యాదగిరి దేశ సేవకు గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం మహబూబ్‌నగర్‌లోని ఎంఎస్ డిగ్రీ కళాశాల సమీపంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కర్ణాటకలోని చిత్రదుర్గ ఆర్మీ సెంటర్‌కు చెందిన అధికారులు సుబేదార్ సుశీల్ కుమార్ తివారి, విజయ్ కుమార్లు యాదగిరి భార్య లలితకు బలిదాన్ బ్యాడ్జ్‌ను అందజేశారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన యాదగిరి సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఆయన త్యాగం కుటుంబానికే కాకుండా స్వగ్రామానికి, జిల్లాకు, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ బోర్డు అధికారులు శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డితో పాటు యాదగిరి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. దివంగత జవాన్ యాదగిరికి ఘనంగా నివాళులర్పించి, ఆయన దేశ సేవను స్మరించుకున్నారు. దేశం కోసం చేసిన త్యాగం మరణంతో ముగియదు... తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. యాదగిరికి లభించిన 'బలిదాన్' గౌరవం అందుకు నిదర్శనం.

## షార్ట్‌సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు

### ‹రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం.. తప్పిన ప్రాణాపాయం

**చిన్నంబావి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**



విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల ఇంట్లో సామగ్రి కాలిపోయిన ఘటన బుధవారం చిన్నంబావి మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రామానికి చెందిన సంపంగి ఈశ్వర్ ఇంట్లో విద్యుత్ వైర్ల నుంచి మంటలు పుట్టి క్షణాల్లో ఇంటి అంతటా వ్యాపించాయి. మంటల ధాటికి, ఇతర గృహోపకరణాలు కాలిపోయి.అగ్నికీలలు ఎగిసిపడటంతో ఇంట్లో దట్టమైన పొగ కమ్ముకుంది. గోడలు నల్లగా మారాయి. విద్యుత్ వైర్లు కరిగిపోయి వేలాడగా.. స్విచ్ బోర్డులు, మీటర్ తదితరాలు కాలిపోయి ప్రమాద తీవ్రతను చాటాయి. కాసేపట్లోనే ఇంటి పరిస్థితి తారుమారైంది. మంటలు మరింత విస్తరించకముందే కుటుంబ సభ్యులు అప్రమత్తమై బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పింది.సంపంగి ఈశ్వర్ చిన్నంబావి ఎంపీడీవో కార్యాలయంలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. రోజువారీ అవసరాల కోసం కష్టపడి సమకూర్చుకున్న ఇంటి సామగ్రి కళ్లముందే మంటల్లో కాలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదం వారిని దిక్కుతోచని స్థితిలోకి నెట్టింది.ప్రభుత్వం ఆదుకోవాలి మంటలు అదుపులోకి వచ్చిన తర్వాత ఇంట్లోని పరిస్థితి మరింత విషాదంగా కనిపించింది. కాలిపోయిన వస్తువులు, నల్లగా మారిన గోడలు, కరిగిపోయిన విద్యుత్ వైర్లు కనిపించడంతో కుటుంబ సభ్యుల ఆవేదన మరింత పెరిగింది.ప్రమాదంలో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది.అగ్నిప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించి నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పెద్దవార్వాల్‌కు బస్సు సౌకర్యం

### సర్పంచ్ విజ్ఞప్తితో కోస్గి డిపో బస్సు ప్రారంభం

### విద్యార్థులు, గ్రామ ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు తొలగింపు

**గండిడ్(ప్రజా జ్యోతి):**

పెద్దవార్వాల్ గ్రామ ప్రజలు, విద్యార్థుల చిరకాల ప్రయాణ సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ జంగం వీరన్న విజ్ఞప్తి మేరకు కోస్గి బస్సు డిపో నుంచి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. దీంతో విద్యార్థులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు, సాయంత్రం 5 గంటలకు బస్సు ద్వారా ప్రయాణించే అవకాశం కలిగింది. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు, వివిధ పనుల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లే గ్రామ ప్రజలకు ఈ బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ జంగం వీరన్న మాట్లాడుతూ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యాన్ని విద్యార్థులు, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు బస్సులో ప్రయాణించే సమయంలో క్రమశిక్షణ పాటించి, ఇతర ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని సూచించారు.గ్రామానికి బస్సు రావడంతో విద్యార్థులు, ప్రజల ప్రయాణ ఇబ్బందులు కొంతవరకు తీరనున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. బస్సు సౌకర్యాన్ని కొనసాగిస్తూ అవసరాన్ని బట్టి మరిన్ని సర్వీసులు అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కోస్గి బస్సు డిపో మేనేజర్, ఉపసర్పంచ్ శివాని రాములు, దిగంబర్‌రావుతో పాటు కటికె భీమోజీ, వి.స్టేజ్ వెంకటేష్, ధ్యానమోని బాబు, సున్నాల రాములు, ఈడిగీ నారాయణ, గొల్ల వెంకటయ్య, గొల్ల పెద్ద మొగులయ్య, నీరటి మొగులయ్య, కయ్య అంజిలయ్య, నీరటి అంజిలయ్య, సున్నాల దస్తయ్య, సున్నాల పెంటప్ప, ఈగల కిష్టప్ప, దప్పు అంజిలయ్య



# పచ్చర్ల గ్రామంలో స్కూల్లో మొక్కలు నాటిన కాస పోగు బేబీ

**ఆలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

రాజోలి మండలం పచ్చర్ల గ్రామం లో ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్ లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కాసపోగు బేబి, ఉపసర్పంచ్ దావీదు, గ్రామ ఎక్స్ ఎంపీటీసీ , బి ఆర్ .ఎస్ పార్టీ రాజోలి మండలం అధ్యక్షులు పచ్చర్ల శ్రీనివాసులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ విజయ లక్ష్మి, పాఠశాల హెచ్.ఎం వెంకట్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కుమాకర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత, పాల్గొన్నారు.



# మేడికొండ గ్రామం లో ఆయుర్వేద అవగాహన, యోగా-ధ్యాన కార్యక్రమం

**ఆలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం మెడికొండలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆయుర్వేద అవగాహన, యోగా మరియు ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ శిల్ప, ఎం ఓ, కృష్ణ, ఎన్ త్రివేణి . జి సూర్యప్రకాష్ , ఏ వై ఐ పాల్గొని విద్యార్థులకు ఆయుర్వేదం, యోగా, ధ్యానం ద్వారా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయుర్వేద వెల్నెస్ వాక్ కార్యక్రమాన్ని డాక్టర్ రవి నాయక్ , ఆర్ డి డి హైదరాబాద్ ప్రారంభించి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు, సిబ్బంది కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు...





# విలేఖరి నరసింహులుపై దాడి దుర్మార్గం

## ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు..

## జర్నలిజంపై దాడి

## దాడిని తీవ్రంగా ఖండించిన జర్నలిస్టు విజయభాస్కర్

**ఆలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతిని ధి)**

గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్గద్వాల పట్టణంలో సీనియర్ విలేఖరి నరసింహులుపై జరిగిన దాడిని జర్నలిస్టు విజయభాస్కర్ తీవ్రస్థాయిలో ఖండించారు. మంగళవారం సాయంత్రం విధులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో అవుటర్ రింగ్ రోడ్డు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద ఇద్దరు యువకులు నరసింహులుపై దాడికి పాల్పడటం అత్యంత దుర్మార్గమైన, అమానుషమైన, హేయమైన చర్య అని మండిపడ్డారు.విలేఖరి తన విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో కారణం లేకుండా దాడి చేయడం ఏమాత్రం సహించరాని విషయమన్నారు. విలేఖరిపై చేయి చేసుకోవడం అంటే కలంతో ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుపై చేయి చేసుకోవడమేనని విజయభాస్కర్ పేర్కొన్నారు.ఇలాంటి దాడులను ఉపేక్షిస్తే భవిష్యత్తులో మరింత మంది జర్నలిస్టులపై దాడులు జరిగే ప్రమాదం ఉందని, అందుకే నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేఖరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.ఈ ఘటనపై వెంటనే స్పందించి కేసు నమోదు చేసిన రూరల్ ఎస్సై శ్రీకాంత్‌కు జర్నలిస్టు విజయభాస్కర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బాధిత విలేఖరికి న్యాయం జరిగేలా దర్యాప్తును వేగవంతం చేసి, దాడికి పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగావిలేఖరులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. జర్నలిస్టుల స్వేచ్ఛను, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడాలి” అని విజయభాస్కర్ స్పష్టం చేశారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన వెన్నెల

## - పేదరికాన్ని జయించి పట్టుదలతో నీట్ లో

## 4459 స్టేట్ ర్యాంక్‌తో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23: జోగులాంబ గద్వాల జిల్లా**



ఐజ మండలం తూముకుంట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చిట్టెం కిష్టన్న లలిత కుమార్తె చిట్టెం వెన్నెల తన ప్రతిభతో సత్తా చాటింది.ఇటీవల నిర్వహించిన నీట్ వైద్య విద్య ప్రవేశ పరీక్షలో 4459 స్టేట్ ర్యాంక్ సాధించి,మొదటి దశ కౌన్సెలింగ్‌లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది.కుటుంబ ఆర్థిక పరిస్థితులు,ఎన్నో కష్టాలు ఎదురైనా చదువులో వెనుకడుగు వేయకుండా పట్టుదలతో ముందుకు సాగిన వెన్నెల ఈ విజయాన్ని సాధించింది.తన కృషితో వైద్య విద్యలో అడుగుపెట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆడపిల్లల చదువుపై ఉన్న సామాజిక ఆలోచనలను అధిగమిస్తూ వెన్నెల సాధించిన విజయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.భవిష్యత్తులో ఎంబిబిఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి,గ్రామీణ నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

# జూరాల నీటి కోసం బీఆర్ఎస్ పోరాటం ఫలించింది!

## - రైతుల ఆందోళనతో కుడి కాలువలకు సాగునీటి విడుదల

### బాసు హనుమంతు నాయుడు

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23:**

జూరాల ప్రాజెక్టు కుడి కాలువ నుంచి రైతులకు సాగునీరు విడుదల చేయడంపై బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరాటం ఫలితంగానే ప్రభుత్వం నీటిని విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..జూరాల నుంచి నీరు అందక పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటానికి దిగిందన్నారు.వేలాది మంది రైతులతో ఆందోళనకు సిద్ధమైన తనను పోలీసులు గృహనిర్బంధం చేసినప్పటికీ,పార్టీ శ్రేణులు,మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల ఆధ్వర్యంలో రైతులు దాదాపు ఆరు గంటల పాటు రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారని తెలిపారు. "పోరాటం నేపథ్యంలో ప్రభుత్వం జూరాల కుడి కాలువలకు నీటిని విడుదల చేసిందని, ఇది రైతుల విజయమని అన్నారు. రైతుల హక్కుల కోసం ప్రశ్నించేది,తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడేది బీఆర్ఎస్ పార్టీనే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, అల్లపాడు ప్రతాప్, చక్రిధర్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,మోనేష్ మరోజు,శ్రీరాములు, డ్యామ్ శ్రీను,మాలిక్, వెంకటేష్ యాదవ్, గంగాధర్,అరవింద్, రవి,వీరేష్,భాస్కర్, మహేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విలేఖరి నరసింహులు పై దాడి అమానుషం,హేయమైన చర్య

## వెంటనే స్పందించి కేసు నమోదు చేసిన రూరల్ ఎస్సై. శ్రీకాంత్ కి ధన్యవాదములు

### ఎస్.తిరుమలేష్, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

### ఎస్.రంజిత్ కుమార్ రాష్ట్ర దళిత జర్నలిస్ట్ ఫోరం సలహాదారుడు

**అలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా మంగళవారం సాయంత్రం గద్వాల పట్టణంలో సీనియర్ విలేకరి నరసింహులు పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో అవుటర్ రింగ్ రోడ్డు పెట్రోల్ బంక్ దగ్గర సీనియర్ విలేఖరి నర్సింహులు పై ఇద్దరు యువకులు అకారణంగా దాడి చేసిన ఘటన బాధాకరమని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజ్వారం ఎస్. తిరుమలేష్,దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర సలహాదారులు పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ ఖండించారు.జరిగిన ఘటనపై గద్వాల రూరల్ ఎస్సై.శ్రీకాంత్ స్పందించి వెను వెంటనే చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.నిందితులను చట్టప్రకారంగా శిక్షించాలని వారు కోరారు.







# ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రాజెక్టుల సాధన కోసం అల్లంపూర్ తాలూకా జేఏసీ చైర్మన్ వై రామ్మోహన్ ఆధ్వర్యంలో బుధవారం అయిజ మండల కేంద్రంలో జరిగినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పాదయాత్ర కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది

**అలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్. అండ్. బి గెస్ట్ హౌస్ ముందు మేడికొండ చౌరస్తానందు ఈ కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు వై రామ్మోహన్ సార్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రైతాంగం ఎన్నో ఆందోళనతో సాధించుకున్న ఆర్డీఎస్ (1958) జూరాల (1981) భీమా కోయిల్ సాగర్ కల్వకుర్తి నెట్టెంపాడు (2005) ప్రాజెక్టులు లిస్టు పథకాలు ఒకటి పూర్తి చేయలేదు. ప్రభుత్వాలు ఏర్పడిన పరిస్థితి మారలేదు కృష్ణా నది జలసాధన కోసమే ఈ నేలన తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం పుట్టింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 13 ఏళ్లు కావస్తున్న కేంద్ర ప్రభుత్వం నీళ్లు పంచలేదు ఇక్కడ కేసీఆర్ ఎంపీగా ఉండగా తెలంగాణ వచ్చింది ఆయనే ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లు పరిపాలించిండు కుర్చీ వేసుకొని పనిచేస్తారు అనుకుంటే నిజమే అనుకున్నాం కానీ ఆ కుర్చీ అధికారం కోసమని వనరులు తరలింపు కోసమే అని తేలిపోయింది అదేవిధంగా స్థానికుడే ముఖ్యమంత్రి అవుతారని ఎక్కువ సీట్లలో గెలిపించిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు పైగా నీళ్లు లేని మహబూబ్నగర్ రంగారెడ్డి జిల్లాల రైతాంగం పోరాడి సాధించుకున్న నీటిని అడ్డదారిలో అక్రమంగా నల్లగొండకు తరలించే దిండి లిఫ్టు పనులను వేగం పెంచారు తెలంగాణకు అనుభవంలో ఉన్న కృష్ణానది నీటిలో నల్లగొండ జిల్లాలోని ఎక్కువ నీరు పారుతుందని ప్రభుత్వానికి తెలుసు ముఖ్యమంత్రికి నీటి పారుదల మంత్రికి ఇంకా బాగా తెలుసు డిండి మూసి ప్రాజెక్టులు నాగార్జున్ సాగర్ ఎడమ కాలువ ఎలిమినేటి మాధవరెడ్డి లిస్టు పూర్తి కాబోయే ఎస్ఎల్బీసీ ఉండగా అక్కడ పాలకవర్గాలు పార్టీలు ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తూ పనులను చేయించుకుంటున్నాయి దిండి లిఫ్టు ఒక తప్పుడు ఇంజనీరింగ్ అని బాధితుల మీద బండలు వేసే విధానం అని జలచౌర్యమని రాజ్యాంగ వ్యతిరేకమని అన్యాయమని ఎన్ని విధాలుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వాలు మౌనంగా ఈ ద్రోహానికి పాల్పడుతూ పనులు కానిస్తున్నాయి అల్లంపూర్ నియోజకవర్గం రైతుల హక్కు అయినటువంటి ఆర్డీఎస్15.7 టీఎంసీల నీరు మరియు 87 500 ఎకరాలు సాగునూరు లేక తాగునీరు లేక గొంతు ఎండుకు పోతుందిలి ప్రభుత్వానికి మా డిమాండ్ ఈ సుంకేసులను బ్యారేజీ చేసినట్టు అలాగే ఆర్డీఎస్ ని కూడా బ్యారేజ్ నిర్మించాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల రైతులు డిమాండ్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ వై రామ్మోహన్ , యు. గోపాల్ రెడ్డి జె.ఎసి వైస్ చైర్మన్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు, భోజన రాజ్యసమితి నాయకులు వినోద్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు , రియల్ ఎస్టేట్ హనుమంతు , జేఏసీ కన్వీనర్, ఉప్పల దేవన్న, ఉత్తనూర్ సంజన, లెనిన్ బాబు నక్క నరేష్, శ్రీకాంత్, తుప్పత్రాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# 43,419 మంది విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు

## - ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ కార్డు.. 24 నుంచి ప్రత్యేక కార్యక్రమం

**గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించే లక్ష్యంతో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఆరోగ్య పరీక్షలు,హెల్త్ ప్రొఫైల్ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 24వ,తేదీ గురువారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్వో) డాక్టర్ సంధ్యా కిరణ్మయి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు,గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 6వ,తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న మొత్తం 43,419 మంది విద్యార్థులకు దశలవారీగా సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి,వారి ఆరోగ్య వివరాలను నమోదు చేయనున్నారు.

**సమగ్ర వైద్య పరీక్షలు:**

వైద్య పరీక్షల్లో భాగంగా విద్యార్థుల ఎత్తు,బరువు,బీఎంఐ,రక్తపోటు,పల్స్ రేట్, హీమోగ్లోబిన్ శాతం,బ్లడ్ గ్రూప్‌తో పాటు కంటి,చెవి,ముక్కు,గొంతు (ఈఎన్‌టీ),గుండె, చర్మం,నాడీ వ్యవస్థ,ఊపిరితిత్తుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తారు.దీర్ఘకాలిక వ్యాధులు,పోషకాహార లోపాలు తదితర ఆరోగ్య సమస్యలను గుర్తించి,అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోనున్నారు.బాలికల ఆరోగ్యానికి సంబంధించి రుతుస్రావం,ఇతర సంబంధిత ఆరోగ్య అంశాలను నమోదు చేసి,అవసరమైన ఆరోగ్య అవగాహన,వైద్య సలహాలు అందించనున్నారు.

**ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్:**

వైద్య పరీక్షల ద్వారా సేకరించిన వివరాల ఆధారంగా ప్రతి విద్యార్థికి ప్రత్యేక హెల్త్ ప్రొఫైల్ కార్డును రూపొందించనున్నారు.ఇందులో విద్యార్థి ఆరోగ్య చరిత్ర,గుర్తించిన ఆరోగ్య సమస్యలు,అందించిన వైద్య సేవలు తదితర వివరాలను నమోదు చేస్తారు. భవిష్యత్తులో విద్యార్థికి ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు గత ఆరోగ్య వివరాలను పరిశీలించి తగిన వైద్య సేవలు అందించేందుకు ఈ ప్రొఫైల్ ఉపయోగపడుతుంది.

**పాఠశాలల వారీగా వైద్య బృందాలు:**

ఆర్‌బీఎస్‌కే వైద్య బృందాల సహకారంతో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖకు చెందిన వైద్య సిబ్బంది పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం మండలాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలను నమోదు చేస్తారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రారంభ దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించి,అవసరమైన వారికి తదుపరి పరీక్షలు,చికిత్స,రిఫరల్ సేవలు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.కార్యక్రమానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పాఠశాలల సిబ్బంది వైద్య బృందాలకు సహకరించాలని కోరారు.

# అలంపూర్‌కు 14 కొత్త రేషన్ షాపులు డీలర్ల నియామకం

## - పూర్తి లబ్ధిదారులకు మరింత చేరువ కానున్న రేషన్ సేవలు

## - రేషన్ కోసం ఇక దూరం వెళ్లాల్సిన అవసరం లేదు

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23:**

అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు రేషన్ సరుకుల పంపిణీని మరింత సులభతరం చేసేందుకు 14 కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేసి డీలర్ల నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్‌కుమార్ తెలిపారు.సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో చర్చించి ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.నియామక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించిన అనంతరం ఎంపికైన డీలర్లకు బుధవారం శాంతినగర్‌లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.కొత్త రేషన్ షాపుల ఏర్పాటుతో నియోజకవర్గంలోని రేషన్ లబ్ధిదారులకు సరుకుల పంపిణీ మరింత సులభతరం కానుందని తెలిపారు





# జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి:జిల్లా ఎస్పీకి వినతి

## - జర్నలిస్టుపై దాడిని ఖండించిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ

**గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.గద్వాల రూరల్ పరిధిలోని సంఘాల చెరువు సమీపంలో రిపోర్టర్ నర్సింహులుపై జరిగిన దాడిని కమిటీ తీవ్రంగా ఖండించింది.దాడిలో గాయపడిన జర్నలిస్ట్ నర్సింహులును టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.అనంతరం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బి.గిరిబాబు మాట్లాడుతూ,నిన్న రాత్రి సుమారు 7 గంటల సమయంలో సంఘాల చెరువు సమీపంలో పాత కక్షల నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులు జర్నలిస్ట్ నర్సింహులుపై దాడి చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.భవిష్యత్తులో జర్నలిస్టులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని పలు ప్రాంతాల్లో వార్తల విషయంలో అవగాహన లేకుండా కొందరు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులను బెదిరింపులకు గురిచేసిన ఘటనలు కూడా ఉన్నాయని గిరిబాబు పేర్కొన్నారు.జర్నలిస్టులు ప్రచురించే వార్తలపై వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే స్పందించాలని,జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగించకుండా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు,ఉపాధ్యక్షులు సురేష్,శ్రీనివాసులు,కేబీ తిమ్మప్ప,టి.వీరన్న,మహబూబ్,వరప్రసాద్,ఇలియాస్, విష్ణువర్ధన్ గౌడ్,సత్యం,రవి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి సరిత తిరుపతయ్య పరామర్శ

### - కుటుంబానికి అండగా ఉంటామని హామీ

**గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:గట్టు మండలం తప్పెట్ల మోర్సు గ్రామానికి చెందిన బీసన్న గౌడ్ (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి,టీజీఎస్‌జీడీసీఎఫ్ఎల్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.బీసన్న గౌడ్ మంగళవారం భారత్‌మాల హైవేపై ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న సరిత తిరుపతయ్య వెంటనే ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని,ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయ సహకారాలను అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొనుపాడు శ్రీనివాస్ గౌడ్,బాలకృష్ణ నాయుడు,ఆనంద్ గౌడ్,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.






# జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

### - అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా గోడపత్రిక,ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**అలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల గోడపత్రిక,ఆహ్వాన పత్రికను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు.అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ,శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఈ నెల 11 నుంచి 20వ,తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉత్సవాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. అలంపూర్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులపై గోడపత్రికలను ఏర్పాటు చేయడంతోపాటు కర్నూలులోనూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానంలో తగిన సంఖ్యలో మహిళా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ జోగుళాంబ అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రత్యేక సెషన్‌కు గద్వాల కలెక్టర్‌కు ఆహ్వానం

### - ఉత్తమ నీటి నిర్వహణ విధానాలపై 24న ఢిల్లీలో ప్రజెంటేషన్

**గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌ను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఈ నెల 24న న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రత్యేక సెషన్‌కు ఆహ్వానించింది.ఈ సందర్భంగా 'బెస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్' అంశంపై జిల్లా కలెక్టర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.దేశంలోని వివిధ ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఉత్తమ నీటి నిర్వహణ విధానాలు,వాటి ద్వారా సాధించిన ఫలితాలు,అనుభవాలను ఈ కార్యక్రమంలో పంచుకోనున్నారు.ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడంతోపాటు,వాటిని జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు, ముఖ్యంగా పీఎండీఎస్‌కేవై కింద చేపడుతున్న కార్యక్రమాలకు అన్వయించుకునే అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు.జాతీయ స్థాయి వేదికపై జోగులాంబ గద్వాల జిల్లా తరపున ఉత్తమ నీటి నిర్వహణ విధానాలపై ప్రజెంటేషన్ ఇచ్చే అవకాశం లభించడం జిల్లాకు గుర్తింపు తీసుకురానుందని పేర్కొన్నారు.



# బీచుపల్లి ఆయిల్ మిల్లులో ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్

## - ఫ్యాక్టరీ లేఅవుట్ పరిశీలన,త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం





**గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని ఆయిల్ మిల్లులో ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన ఫ్యాక్టరీ లేఅవుట్‌ను టీజీ ఆయిల్‌ఫెడ్,హైదరాబాద్‌కు చెందిన సాంకేతిక బృందం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు.టీజీ ఆయిల్‌ఫెడ్‌కు చెందిన టి.సుధాకర్‌రెడ్డి,జె.సత్యనారాయణ (మేనేజర్‌మార్కెటింగ్),శ్రీకాంత్‌రెడ్డి(మేనేజర్‌ప్లాంట్స్ అండ్ ప్రాజెక్ట్స్),ఆకుల బాలకృష్ణ(మేనేజర్‌టెక్నికల్)తదితరులతో కూడిన సాంకేతిక బృందం బీచుపల్లి ఆయిల్ మిల్లును పూర్తిగా పరిశీలించినట్లు తెలిపారు.ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు,యంత్రాల ఏర్పాటు,ఉత్పత్తి ప్రక్రియకు అనుగుణంగా ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలను బృందం పరిశీలించినట్లు రాజ్‌కుమార్ వివరించారు.ముఖ్యంగా సీడ్ హౌస్‌లో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన నమూనా లేఅవుట్‌ను ఖరారు చేసినట్లు తెలిపారు.ఖరారు చేసిన లేఅవుట్‌కు అనుగుణంగా తదుపరి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సాంకేతిక బృందం తెలిపిందన్నారు.ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరలో పూర్తి చేసి,ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని బృందం వెల్లడించినట్లు రాజ్‌కుమార్ తెలిపారు.ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి వస్తే జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు మరింత ప్రోత్సాహం లభించడంతోపాటు రైతులకు గెలల సేకరణ,తూకం,రవాణా, ప్రాసెసింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

### వెంకటాపురంలో గెలల సేకరణ కేంద్రం పరిశీలన

అనంతరం అయిజ మండలం వెంకటాపురం స్టేజి వద్ద ఏర్పాటు చేయనున్న ఆయిల్‌పామ్ గెలల సేకరణ కేంద్రాన్ని సాంకేతిక బృందం పరిశీలించింది.కేంద్రంలో వెయ్‌బ్రిడ్జి, రైతు సేవా కేంద్రం తదితర సౌకర్యాల ఏర్పాటుకు నిధులు,అనుమతులు మంజూరైనట్లు రాజ్‌కుమార్ తెలిపారు.రైతులకు సులభంగా గెలల సేకరణ,తూకం, రవాణా సౌకర్యాలు అందేలా పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నరేష్ (సివిల్ ఇంజనీర్,టీజీ ఆయిల్‌ఫెడ్),ఉద్యాన శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెన్నచేడ్ సీతారామస్వామి ఆలయంలో ఘనంగా 'స్వచ్ఛభారత్'

## సేవా సంకల్ప యాత్రలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం

**గండీడ్, (ప్రజా జ్యోతి):**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గండీడ్ మండల బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల రోజుల లి'సేవా సంకల్ప యాత్ర'లిలో భాగంగా బుధవారం వెన్నచేడ్ గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కె. విజయ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో, కార్యక్రమ కన్వీనర్ నరహరి రెడ్డి, కో-కన్వీనర్ భద్రేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. గ్రామాలు, దేవాలయాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, పరిశుభ్రతే నిజమైన సేవ అని నాయకులు పేర్కొన్నారు. ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలందరూ పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గడ్డమీది మల్కయ్య, రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చాకలి బాలయ్య, సీనియర్ నాయకులు పటేల్ గోపాల్, వెంకట్ రెడ్డి, జ్ఞానేశ్వర్, శివ, నరేష్, నవీన్తో పాటు మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరికీ భోజన సౌకర్యం కల్పించారు.



# ధరూర్ హేమంత్ జువెలరీ షాపులో కర్ణాటక పోలీసుల తనిఖీలు

## దొంగతనం చేసిన బంగారం విక్రయించినట్లు నిందితుడి వాంగ్మూలం

## రికవరీ కోసం వచ్చిన పోలీసులు

**ఆలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ గ్రామంలోని హేమంత్ జువెలరీ షాపులో కర్ణాటక పోలీసులు బుధవారం రాత్రి తనిఖీలు చేపట్టారు.కర్ణాటకకు చెందిన ఓ దొంగ తను దొంగతనం చేసిన భారీ మొత్తంలో ధరూర్‌లోని హేమంత్ జువెలరీ షాపులో బంగారం విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైన నేపథ్యంలో, ఆ బంగారం రికవరీ కోసం కర్ణాటక పోలీసులు ధరూర్‌కు వచ్చినట్లు తెలిసింది.గతంలోనూ ఈ జువెలరీ షాపు యజమానికి ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్తులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వచ్చినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.దొంగతనం చేసిన బంగారం కొనుగోలు చేసినట్లు గతంలో పోలీసులు పలుమార్లు సదరు షాపులో తనిఖీలు చేసి బంగారాన్ని రికవరీ చేసిన సందర్భాలు చాల ఉన్నాయని వారు చెబుతున్నారు..అయితే గతంలోను చాలసార్లు ఇతర జిల్లాల పోలీసులు వచ్చి రికవరీ చేసిన ఆ షాపు యజమాని తీరు మారడంలేదని పోలీసులను మ్యానేజ్ చేసుకుని వారికి ఎంతోకొంత ముట్టచెప్పడం వల్లే తను దర్జాగా దొంగ బంగారం కొంటున్నాడని పోలీసుల తీరుపై ఆరోపణలు వస్తున్నాయి..ప్రస్తుతం కర్ణాటక పోలీసులు చేపట్టిన తనిఖీల్లో ఎంత మొత్తంలో బంగారం రికవరీ అయింది? ఎవరెవరికి సంబంధం ఉంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. పోలీసుల అధికారిక ప్రకటన అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



# బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మీడియా సమావేశం

## - మాజీ మంత్రుల మీడియా సమావేశంలో గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి - బాసు హనుమంతు నాయుడు

**గద్వాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23:**

బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు,పార్టీ సీనియర్ నాయకులతో కలిసి గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు.మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టుల నుంచి మోటార్ ఆన్ చేసి రైతులకు నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల వ్యవసాయానికి కనీసం12 గంటలు కరెంటు ఇవ్వలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ఆరోపించారు.రైతుల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం, రైతుల తరఫున ప్రశ్నించే గొంతులను అణిచివేసేందుకు మా పార్టీ నాయకులను ముందస్తు నిర్బంధాలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హనుమంతు లక్ష్మీకాంత్ రెడ్డి,బీచుపల్లి, ఆల్లపాడు ప్రతాప్,చక్రిధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు,సోమశేఖర్ రెడ్డి,శ్రీరాములు,అంజి, ప్రహ్లాదు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





# ఆయుష్ వైద్యంపై అవగాహనకై మెగా శిబిరం

## - ఉచితంగా ఆయుర్వేద, హోమియోపతి, యునాని వైద్య సేవలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23:( ప్రజా జ్యోతి బ్యూరో ):**

11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం శ్రీనివాస కాలనీ, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలోని యోగా షెడ్‌లో మెగా ఇంటిగ్రేటెడ్ ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్లు జి. సంతోష్, కె. మంజుల శ్రీశైలం శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఆయుష్ ప్రోగ్రామ్ మేనేజర్ డా. ఎం. సురేష్, ఆయుర్వేద ఎస్ఎంఓ డా. గీతా కాంచన్, హోమియో ఎస్ఎంఓ డా. రూత్, యునాని వైద్యురాలు డా. అమ్‌తుల్ హసీబ్ పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డా. గీతా కాంచన్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానం, ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆయుర్వేద, హోమియోపతి, యునాని మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలకు ఆయుష్ వైద్య విధానాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణలో ఆయుష్ విధానాల ప్రాధాన్యతను తెలియజేయడమే శిబిరం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.



# నాణ్యమైన ప్రభుత్వ విద్యే సుపరిపాలనకు కొలమానం

## - ప్రభుత్వ బడుల బలోపేతం కోసం ప్రజల నుంచి బలమైన డిమాండ్ రావాలి

## - టీపీఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయం

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రభుత్వ విద్యా వ్యవస్థ స్థితిగతులే సుపరిపాలనకు నిజమైన కొలమానమని తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ కోర్ కమిటీ సభ్యురాలు, డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ సృజన యాదవ్ అన్నారు. మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడంపై దృష్టి పెట్టడం కంటే, ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందేలా వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.టీపీఎఫ్ కోర్ కమిటీ సభ్యుడు, మాజీ ఐఏఎస్ అధికారి డా. ఎం.వి. రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 50 లక్షల కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడం వల్ల దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యపై నమ్మకం లేకపోవడంతో అనేక కుటుంబాలు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపాల్సి వస్తోందని, ఇందుకోసం భారీగా ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక భారాన్ని, అప్పులను భరించాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వాలు సమగ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. "మెరుగైన నాణ్యమైన ప్రభుత్వ విద్య కోసం డిమాండ్ చేయకుండా పేద కుటుంబాలు ఎందుకు ఇంకా మౌనంగా బాధపడాలి?" అని డా. ఎం.వి. రెడ్డి ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, తెలంగాణలో పాఠశాల విద్య ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో టీపీఎఫ్ చేపట్టిన 12 రోజుల విద్యా బస్సు యాత్రలో భాగంగానే ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

**ప్రభుత్వ బడుల్లో 'బడి నిద్ర':**

విద్యా బస్సు యాత్రలో భాగంగా టీపీఎఫ్ బృందం 'బడి నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజల దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో సెప్టెంబర్ 23న మానుగొండలోని ముదిరెడ్డిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో రాత్రి బస చేసినట్లు తెలిపారు. మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల్లో తమ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా గణనీయమైన మార్పు కనిపించిందా అని సమావేశానికి హాజరైన వారిని ప్రశ్నించారు. దీనికి హాజరైన వారి నుంచి పెద్దగా ఎలాంటి మెరుగుదల కనిపించలేదనే అభిప్రాయం వ్యక్తమైనట్లు తెలిపారు."ప్రజల నుంచి బలమైన, విస్తృతమైన డిమాండ్ లేకుండా ఏ ప్రభుత్వం కూడా అర్థవంతమైన మార్పును తీసుకురాదు" అని ఆకునూరి మురళి పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆకునూరి మురళి అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ పద్మజా షా టీపీఎఫ్‌ను పరిచయం చేయగా, నిఖిల్ విజయ కృష్ణ సంస్థ లక్ష్యాలను వివరించారు. ఈ సమావేశంలో టీపీఎఫ్ సభ్యులు ప్రొఫెసర్ పద్మజా షా, ఆకునూరి మురళి (మాజీ ఐఏఎస్), ఎం.వి. రెడ్డి (మాజీ ఐఏఎస్), సృజన యాదవ్, ముప్పూరి కుమారన్న, నిఖిల్ విజయ కృష్ణ పాల్గొన్నారు.



# కల్వాల్ గ్రామ మహిళా సమైక్య భవనం నిర్మాణానికి భూమి పూజ

**నర్వ సెప్టెంబరు 23 ప్రజా జ్యోతి**





తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నగారి ఆదేశాల మేరకు.మక్తల్ నియోజకవర్గం: నర్వ మండలం కల్వల్ గ్రామంలో మహిళా సమైక్య నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు , ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శంస్ చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడేలా మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి ఈ ఉపేందర్ రెడ్డి గారు, ఎంపీడీవో శ్రీనివాస్ నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ గారు, పి. జగన్ మోహన్ రెడ్డి ,ఏఎంసీ వైస్ చైర్మన్ డి. కృష్ణారెడ్డి , కల్వల గ్రామ సర్పంచ్ చెన్నప్ప , పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ఏపీఎం చెన్నప్ప గారు, మండల ఉపాధ్యక్షులు శరణప్ప , మండల జనరల్ సెక్రటరీ నాగన్న గారి వివేకవర్ధన్ రెడ్డి , ప్రచార కార్యదర్శి బీసం రవికుమార్ బిసం రామకృష్ణ,నర్వ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పి. అశోక్ గౌడ్ , నర్వ గ్రామ సర్పంచ్ టి. హనుమంత్ రెడ్డి గారు, నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్దల ఆంజనేయ రెడ్డి గారు, కల్వల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డల హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డబ్బా నరసింహులు, చంద్రకాంత్, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆశ వర్కర్లు, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి టు పెద్ద కడుమూరు బీటీ రోడ్డు పనులు ప్రారంభం

## నాలుగు కిలోమీటర్లకు నాలుగు కోట్ల నిధులతో

**నర్వ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

75 ఏళ్లుగా కొత్తపల్లి గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న బీటీ రోడ్డు చిరకాల స్వప్నం నేడు సాకారమైంది. నారాయణపేట జిల్లా నర్వ మండలం పెద్దకడుమూరు గ్రామం నుండి కొత్తపల్లి గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరం గల దయటి రోడ్డు పనులకు నాలుగు కోట్ల నిధులతో భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు,తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న ఆదేశాల మేరకు సంబంధిత పంచాయితీ రాజు అధికారులు, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు గీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించడం జరిగింది.ప్రజల అవసరాలను గుర్తించి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది.కొత్తపల్లి బీటీ రోడ్డు పనుల ప్రారంభం అందుకు మరో ఉదాహరణ. అభివృద్ధి మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిఅన్నగారికి కొత్తపల్లి ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ ఉపేందర్ రెడ్డి , ఎంపీడీవో శ్రీనివాస్ , నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ , జగన్మోహన్ రెడ్డి గారు, ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి గారు, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ జనార్ధన్ చారి , పంచాయతీ కార్యదర్శి కృష్ణ నర్వ గ్రామ సర్పంచ్ టి. హనుమంత్ రెడ్డి , పెద్ద కడుమూరు సర్పంచ్ గోవింద్ చిత్తనూరు సర్పంచ్ మురళి డైరెక్టర్ మార్క్ నరేష్ మండల ఉపాధ్యక్షులు శరణప్ప మండల జనరల్ సెక్రటరీ నాగన్న గారి వివేకవర్ధన్ రెడ్డి , ప్రచార కార్యదర్శి బీసం రవికుమార్ , బీసం రామకృష్ణ గారు, నర్వ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పి. అశోక్ గౌడ్ గారు, నర్వ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సద్దల ఆంజనేయ రెడ్డి గారు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కొత్తపల్లి గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

### - భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ గురువారం మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతాల్లో చేపడుతున్న భద్రత, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, ప్రజల రద్దీ నియంత్రణ తదితర ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని



ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడ్లు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్2026 ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

### - 93.59 శాతం నోటీసుల పంపిణీ.. 45.33 శాతం విచారణలు పూర్తి

### - రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ హరిప్రియ

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

75జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పారదర్శకంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జడ్చర్ల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె ఎస్ఐఆర్2026 ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోటీసుల పంపిణీ, విచారణల పురోగతితో పాటు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 93.59 శాతం నోటీసుల పంపిణీ, 45.33 శాతం విచారణలు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన విచారణలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా ఏఈఆర్ఓ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న ఫారం6 (కొత్త ఓటరు నమోదు), ఫారం7 (ఓటరు తొలగింపు), ఫారం8 (ఓటరు వివరాల సవరణ) దరఖాస్తులను పరిశీలించి, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్2026 ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని హరిప్రియ కోరారు. ఓటర్లకు ప్రక్రియపై అవసరమైన అవగాహన కల్పించి, విచారణలకు వారు హాజరయ్యేలా సహకరించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జడ్చర్ల తహసీల్దార్, ఏఈఆర్ఓ నర్సింగరావు, అదనపు తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ (ఎం), ఎన్నికల డీటీ తదితర అధికారులు పాల్గొన్నారు.



## సర్కిళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

### - 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23:( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూడళ్లు, సర్కిళ్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్కిళ్లలో ఏర్పాటు చేసిన కళాకృతులు, ఫౌంటెన్లు, ఆకర్షణీయ బొమ్మల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సర్కిళ్లలో నెలకొన్న సమస్యలు, నిర్వహణ పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మరమ్మతులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్



తక్షణ చర్యలు చేపట్టి 24 గంటల్లో అవసరమైన మరమ్మతులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. సర్కిళ్లు, కూడళ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా, ఆకర్షణీయంగా, సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని సర్కిళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థులు లక్ష్య సాధనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## - 'మహబూబ్‌నగర్ ఫస్ట్' శిక్షణ కేంద్రంలో ఘనంగా గణపతి పూజలు - హాజరైన లక్ష్మి ప్రసన్న

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

యువత, విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సతీమణి యెన్నం లక్ష్మి ప్రసన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని 'మహబూబ్‌నగర్ ఫస్ట్' శిక్షణ కేంద్రంలో ప్రతిష్ఠించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ కేంద్రానికి చేరుకున్న లక్ష్మి ప్రసన్నకు సంస్థ నిర్వాహకులు, అధ్యాపక బృందం, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వినాయక స్వామివారిని దర్శించుకుని, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య విశేష పుష్పార్చనలు, శాస్త్రోక్త పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో మహబూబ్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుని అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను సాకారం చేసే దిశగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**కోలాటంతో సందడి.. భక్తిశ్రద్ధలతో అన్నదానం:**

అనంతరం 'మహబూబ్‌నగర్ ఫస్ట్' శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని లక్ష్మి ప్రసన్న ప్రారంభించారు. విద్యార్థినులు, శిక్షకులతో కలిసి స్వయంగా కోలాటం ఆడి కార్యక్రమంలో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం మట్టి వినాయక విగ్రహాన్ని విద్యార్థులు నృత్యాలు, బాజాభజంత్రీలు, కోలాహలం మధ్య మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం శిక్షణ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'మహబూబ్‌నగర్ ఫస్ట్' పర్యవేక్షకులు గుండా మనోహర్, సంస్థ ఇన్‌చార్జి నిజలింగప్ప, అనిల్, శిక్షకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.






# గణేష నిమజ్జనం వినూత్న కార్యక్రమం

**అలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ నందు కొత్త బస్టాండ్ సమీపంలో అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర గణేష్ నిమజ్జనం వినూత్న కార్యక్రమం కు శ్రీకారం చుట్టింది.వివరాల్లోకి వెళ్తే ఇక్కడ ప్రతిష్టించిన మట్టి వినాయకుని పర్యావరణానికి అనుకూలంగా హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఒక తొట్టిలో మట్టి వినాయకుని పెట్టి నీళ్లతో ఆ మట్టి వినాయకుని పైన పోయడం ఒక గొప్ప కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందని ప్రతి భక్తుడు ఈ సన్నివేశంలో పాల్గొని భగవంతుని పాత్రకు కృప కావడం ఆనందదాయకమని ప్రజలు పేర్కొంటున్నారు



# గణేష్ మండపం వద్ద అన్నదానం

## అన్న దాన దాత పోలీస్ పి చిన్న రాములు

**నర్వ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని కర్రెమ్మ దేవాలయం వద్ద అంబేద్కర్ యువజన సంఘం యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం ఇదే గ్రామానికి చెందిన పెద్దింటి చిన్న రాములు పోలీసు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు,



# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని మోదీ ఫొటో తప్పనిసరిగా ఉండాల్సిందే!

## ప్రస్తుత ప్రధాని ఫొటో లేకపోవడంపై బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

**గండీడ్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**



ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని గండీడ్ మండల బీజేపీ అధ్యక్షుడు కె. విజయ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో మాజీ ప్రధానమంత్రుల ఫొటోలు కనిపిస్తున్నప్పటికీ, ప్రస్తుతం దేశ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడం సరికాదని ఆయన అన్నారు."మాజీ ప్రధానుల ఫొటోలు ఉంటే.. ప్రస్తుత ప్రధాని ఫొటో ఎందుకు లేదు?"ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుత ప్రధానమంత్రి ఫొటోను ఏర్పాటు చేయడం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజయ్ కుమార్ రెడ్డి కోరారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుత ప్రభుత్వానికి సంబంధించిన అధికారిక ప్రదర్శనలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, ఎక్కడైనా లోపాలు ఉంటే సంబంధిత అధికారులు వెంటనే సరిదిద్దాలని ఆయన కోరారు. ప్రజలకు సేవలందించే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రధానమంత్రి ఫొటో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్, పీహెచ్‌సీలను పరిశీలించిన ప్రత్యేక అధికారి

**గండీడ్(ప్రజా జ్యోతి):**

మండల ప్రత్యేక అధికారి, పీడీ హౌసింగ్ ప్రత్యేక అధికారి కె. వెంకట ఉపేందర్‌రెడ్డి బుధవారం గండీడ్ మండల కేంద్రంలోని కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ఆయా శాఖల పనితీరు, సౌకర్యాలను పరిశీలించారు. మొదట కేజీబీవీని సందర్శించిన ఆయన తరగతి గదులు, వసతి గృహం, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న వసతి, సౌకర్యాలు, ఆహార నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్న సిబ్బందిని అభినందించారు.అనంతరం జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న పప్పు నాణ్యత తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భోజనం పరిశుభ్రంగా, నాణ్యంగా, పోషక విలువలతో ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బంది, వంటగది నిర్వాహకులకు సూచించారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారి ఆసుపత్రి పరిసరాలు, లోపలి ప్రాంతాల్లో పరిశుభ్రతను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా వైద్యులు, సిబ్బంది నిరంతరం శుభ్రతను పాటించాలని సూచించారు. రోగుల ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గండీడ్ ఎంపీడీవో మంజుల, ఎంఈవో జనార్దన్, పీహెచ్‌సీ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, కేజీబీవీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, పంచాయతీ కార్యదర్శి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



# షాషాబ్ గుట్ట దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

## - రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ నగరంలోని షాషాబ్ గుట్ట దర్గాను గౌరవ ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా షాషాబ్ గుట్ట పెద్దలు సయ్యద్ అబ్దుల్ రజాక్ షా ఖాద్రిని కలిసి అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు అవీజ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉదండపురంలో అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

## - ప్రజలకు మెరుగైన వైద్యం,విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి సర్పంచ్ గొల్ల మహేష్

**ఇటిక్యాల (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 23: జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల**

ఉదండపురం గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్ గ్రామంలోని పల్లె దవాఖానా,ప్రభుత్వ పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పలు కార్యక్రమాలను పరిశీలించారు.పల్లె దవాఖానాలో ప్రజలకు సరైనవైద్యం,అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య సిబ్బందిని కోరారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులకునాణ్యమైన,పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ స్నేహితుడు మేకల సోముపల్లి రాజు ఫ్యాన్‌ను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.



